ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 19.10.2026 సమయం: 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. భారత్-న్యూజిలాండ్ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం రేపటి నుంచి అధికారికంగా అమల్లోకి రానుందని కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్ తెలిపారు.

2. భారత్‌తో వాణిజ్య ఒప్పందాన్ని ఖరారు చేసే దిశగా అమెరికా దాదాపు ముగింపు దశకు చేరుకుందని అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో తెలిపారు.

3. దేశంలోని రైతులకు మరింత చేరువయ్యేలా అప్‌గ్రేడెడ్ 'అగ్రి వెల్ఫేర్ పోర్టల్ ' ను కేంద్ర వ్యవసాయ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ప్రారంభించారు.

4. జపాన్‌లోని ఐచి-నగోయా వేదికగా జరుగుతున్న ఏషియన్ పారా గేమ్స్‌లో భారత క్రీడాకారులు తొలి రోజే 11 పతకాలు సాధించారు.

**REV GOYAL-NEW ZEALAND FTA**

విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని భారత్-న్యూజిలాండ్ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం రేపటి నుంచి అధికారికంగా అమల్లోకి రానుంది. దీంతో న్యూజిలాండ్‌కు జరిగే భారతీయ ఎగుమతులకు నూటికి నూరు శాతం సుంకం లేని ప్రవేశం లభిస్తుంది. ఢిల్లీలో జరిగిన ఈ ఒప్పంద అమలు వేడుకల్లో కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పియూష్ గోయల్ మాట్లాడుతూ... ఇది 'వికసిత్ భారత్ 2047' ఒప్పందానికి అనుగుణంగా ఉందన్నారు. ముఖ్యంగా MSME లు, చేతివృత్తులవారు, రైతులు, ఫార్మా రంగాల ఎగుమతిదారులకు ఈ ఒప్పందం ఎంతో అద్భుతమైన అవకాశాలను కల్పిస్తుందన్నారు. 2030 నాటికి ద్వైపాక్షిక వస్తు,

సేవల వాణిజ్యాన్ని సుమారు 35 వేల కోట్ల రూపాయలకు రెట్టింపు చేయడమే లక్ష్యంగా ఇరు దేశాలు కృషి వేస్తున్నాయని తెలిపారు. పండ్లు, కూరగాయలు, సుగంధ ద్రవ్యాలు తదితర వ్యవసాయోత్పత్తులకు భారతీయ రైతులకు విస్తృత మార్కెట్ లభిస్తుందని మంత్రి పియూష్ గోయల్ అన్నారు. ఉత్పాదకతను పెంచడానికి, అధిక ఆదాయాన్ని సమకూర్చడానికి, జీవనోపాధిని మెరుగుపరచడానికి ఈ ఒప్పందం దోహదపడుతుందని చెప్పారు.

**Byte - PIYUSH GOYAL**

NSD

**RUBIO TRADE DEAL**

భారత్‌తో వాణిజ్య ఒప్పందాన్ని ఖరారు చేసే దిశగా అమెరికా దాదాపు ముగింపు దశకు చేరుకుందని అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో తెలిపారు. ఉజ్బెకిస్థాన్‌లోని సమర్‌ఖంద్‌లో మీడియాతో మాట్లాడుతూ ఆయన... రష్యా నుంచి చమురు, గ్యాస్‌ను దిగుమతి చేసుకునే దేశాలపై ఆంక్షలను తాత్కాలికంగా మినహాయించాలన్న వాషింగ్టన్ నిర్ణయాన్ని ఈ సందర్భంగా రూబియో సమర్థించారు. ప్రపంచ ఇంధన సరఫరాలు, ధరలపై ఒత్తిడిని తగ్గించేందుకే ఈ చర్య తీసుకున్నట్లు ఆయన స్పష్టం చేశారు. కాగా, మార్కో రూబియో రేపు ముంబైలో పర్యటిస్తారు. ఈ పర్యటనలో భాగంగా విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్‌తో సమావేశమవుతారు. అలాగే ఈ వారాంతంలో ఆయన జామ్‌నగర్‌ను కూడా సందర్శించనున్నట్లు సమాచారం.

NSD

**JITENDRA SINGH-SPECIAL CAMPAIGN**

కేంద్ర సిబ్బంది, ప్రజా ఫిర్యాదులు, పెన్షన్ల శాఖ సహాయ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ న్యూఢిల్లీలో 'స్పెషల్ క్యాంపెయిన్ 6.0' పురోగతిని సమీక్షించారు. పరిశుభ్రత, పనిలో సామర్థ్యాన్ని పెంపొందించడం, డిజిటల్ పాలనను ప్రోత్సహించడం, మెరుగైన కార్యాలయ వాతావరణాన్ని సృష్టించడం, పెండింగ్ అంశాలను సకాలంలో పరిష్కరించడం, అధికారిక వనరుల నిర్వహణను మెరుగుపరచడమే ఈ ప్రచార ముఖ్య ఉద్దేశమని తెలియజేశారు. మీడియాతో మాట్లాడుతూ

మంత్రి... ఇది స్వచ్ఛతకు సంబంధించిన 6వ ఎడిషన్ అని, ఈనెల 2వ తేదీన ప్రారంభమైన ఈ ప్రచారం ఈ నెల 31 వరకు కొనసాగుతుందని పేర్కొన్నారు.

NSD

**GOVT- META**

ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్ మాతృసంస్థ 'మెటా' కు కేంద్ర ప్రభుత్వం కీలక ఆదేశాలు జారీ చేసింది. వినియోగదారులకు నిర్దిష్టమైన ఒకే రకమైన కథనాలు, వాదనలు మాత్రమే అధికంగా కనిపించేలా సిఫార్సు వ్యవస్థలు వ్యవహరించకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించింది. ప్రజా శాంతిభద్రతలకు విఘాతం కలిగించే, హింసను ప్రేరేపించే, ఇతర చట్టవిరుద్ధమైన కార్యకలాపాలకు దారితీసే కంటెంట్‌పై నిఘాను మరింత కఠినతరం చేయాలని ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ పేర్కొంది. ప్రస్తుతం జరుగుతున్న బహిరంగ ఈవెంట్‌లు లేదా ఘటనలకు సంబంధించిన ఫోటోలు, వీడియోలు, గ్రాఫిక్స్, ఇతర కంటెంట్‌కు సంబంధించి తగిన సమాచారాన్ని అందించాలని మెటాను కోరింది. ముఖ్యంగా ఆ కంటెంట్ ఎప్పటిది, ఎక్కడిది, దాని ప్రామాణికత ఏమిటి అ నేది వినియోగదారులకు స్పష్టంగా తెలిసేలా తగిన చర్యలు తీసుకోవాలని మంత్రిత్వ శాఖ పునరుద్ఘాటించింది.

NSD

**SHIVRAJ- AGRI PORTAL**

దేశంలోని రైతులకు మరింత చేరువయ్యేలా అప్‌గ్రేడెడ్ 'అగ్రి వెల్ఫేర్ పోర్టల్ ' ను కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ప్రారంభించారు. ఈ పోర్టల్ ద్వారా రైతులు ప్రభుత్వ పథకాలు , ఆర్థిక సాయం , వ్యవసాయ సమాచారాన్ని నేరుగా తమ మొబైల్ ఫోన్ల ద్వారా సులభంగా పొందవచ్చు. మధ్యవర్తుల ప్రమేయం , విధానపరమైన అడ్డంకులను తొలగించడమే ఈ డిజిటల్ వేదిక ముఖ్య ఉద్దేశం. ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ మంత్రి...

బైట్ ... శివరాజ్ సింగ్ చౌహాన్

NSD

**POLAND PM-INDIA VISIT**

పోలాండ్ ప్రధానమంత్రి డొనాల్డ్ టస్క్ బుధవారం నుంచి మూడు రోజుల పాటు భారత్ లో పర్యటిస్తారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆహ్వానం మేరకు ఆయన ఈ పర్యటన

చేపడుతున్నారు. ఈ పర్యటనలో పోలాండ్ ఆర్థిక, అటవీ శాఖ మంత్రి ఆండ్రెజ్ డొమాన్స్ స్కీతో పాటు వాణిజ్య ప్రతినిధి బృందం ఆయన వెంట రానుంది. వచ్చే గురువారం నరేంద్ర మోదీతో ప్రధాని డొనాల్డ్ టస్క్ ద్వైపాక్షిక చర్చలు జరుపుతారు. ఈ భేటీలో ఇరు దేశాల ద్వైపాక్షిక సంబంధాల పురోగతితో పాటు, ప్రాంతీయ, అంతర్జాతీయ అంశాలపై అభిప్రాయాలను పంచుకుంటారు. ఢిల్లీ పర్యటన ముగిసిన అనంతరం డొనాల్డ్ టస్క్ బెంగళూరుకు వెళ్తారు. అక్కడ ఐటీ, అంతరిక్ష రంగాలకు చెందిన వివిధ వ్యాపార ప్రముఖులు, పారిశ్రామిక వేత్తలతో సమావేశమవుతారు. ఈ పర్యటన ద్వారా భారత్-పోలాండ్ వ్యూహాత్మక భాగస్వామ్యం మరింత బలపడుతుందని విదేశాంగ మంత్రిత్వ శాఖ వెల్లడించింది.

NSD

**EVE FRANCE- PROTEST**

జీవన వ్యయం విపరీతంగా పెరిగిపోవడంతో పాటు ద్రవ్యోల్బణాన్ని నివారించాలని కోరుతూ యూరప్ దేశాలలో నిరసన జ్వాలలు ఎగసిపడుతున్నాయి. దక్షిణ ఫ్రాన్స్‌లోని మార్సెయిల్ నగరంలో ఈరోజు మధ్యాహ్నం నుంచి రాత్రి 8 గంటల వరకు అన్ని రకాల సభలు, ప్రదర్శనలపై పోలీసు శాఖ నిషేధం విధించింది. శనివారం దేశ వ్యాప్తంగా జరిగిన నిరసనల సందర్భంగా హింసకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మెక్రాన్ హెచ్చరించిన సంగతి తెలిసిందే . ఫ్రాన్స్ లో శనివారం జరిగిన దేశవ్యాప్త ప్రదర్శనల్లో రైతులు, కార్మిక సంఘాలు, వాతావరణ కార్యకర్తలు, విద్యార్థులతో సహా సుమారు 5 లక్షల 50 వేల మంది పాల్గొన్నారు. అయితే ఈ ఆందోళనలు ఒక్కసారిగా ఉద్రిక్తంగా మారి హింసాత్మక ఘర్షణలకు దారి తీశాయి. ఈ ఘర్షణల్లో పోలీసులు, భద్రతా సిబ్బంది గాయపడగా వారిలో ఏడుగురి పరిస్థితి విషమంగా ఉందని ఫ్రాన్స్ అంతర్గత మంత్రిత్వ శాఖ వెల్లడించింది. కేవలం ఫ్రాన్స్ లోనే కాకుండా ఉత్తర ఇటలీలోనూ నిరసనలు మిన్నంటాయి.

NSD

**REV ASIAN PARA GAMES-MEDALS**

జపాన్‌లోని ఐచి-నగోయా వేదికగా జరుగుతున్న ఏషియన్ పారా గేమ్స్‌లో భారత క్రీడాకారులు మంచి ప్రదర్శన కనబరుస్తున్నారు. తొలి రోజే పతకాల ఖాతాలో 4 స్వర్ణాలు, 5 రజతాలు, 2 కాంస్యాలతో సహా మొత్తం 11 పతకాలు సాధించింది. పారా-అథ్లెటిక్స్ లో పురుషుల లాంగ్ జంప్ విభాగంలో నిషాద్ కుమార్ 7.11 మీటర్ల దూరం దూకి భారత్‌కు తొలి స్వర్ణ పతకాన్ని అందించారు. అలాగే మహిళల 1,500 మీటర్ల పరుగు పందెంలో సౌమ్య - గోల్డ్ మెడల్ సాధించగా.. రాధా వెంకటేష్ రజత పతకం కైవసం చేసుకున్నారు. పురుషుల జావెలిన్ త్రో ఈవెంట్లో రింకు స్వర్ణం సాధించగా, అజిత్ సింగ్ రజత పతకం గెలుచుకున్నారు. మహిళల 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ షూటింగ్ ఈవెంట్‌లో మోనా అగర్వాల్ గేమ్స్ రికార్డుతో స్వర్ణ పతకం కైవసం చేసుకోగా, అవని లేఖర రజత పతకం సాధించారు. మరోవైపు జూడో విభాగంలోనూ భారత్ పతకాలు సాధించింది. అలాగే పారా స్విమ్మింగ్‌లో పురుషుల 100 మీటర్ల ఫ్రీస్టైల్ ఈవెంట్‌లో రవి కార్తీక్ రజత పతకం సాధించారు.

NSD

**SANJIO EP-I 19.10.2026**

**REV GOYAL-NEW ZEALAND FTA**

India and New Zealand Free Trade Agreement (FTA) will come into force from tomorrow on the occasion of Vijay Dashami. The agreement will provide duty-free access for 100 per cent of Indian exports to New Zealand. Addressing the ceremony marking the entry into force of the India-New Zealand Free Trade Agreement in New Delhi today, Commerce and Industry Minister Piyush Goyal said that the agreement is aligned with the vision of Prime Minister Narendra Modi for Viksit Bharat 2047. He said, the agreement opens significant new opportunities for India's exporters, particularly MSMEs, artisans, farmers and pharma. The Minister highlighted that both the countries have agreed to work towards the goal of doubling bilateral trade in goods and services with New Zealand to approximately 35 thousand crore rupees by 2030.

**(Byte - PIYUSH GOYAL)**

Mr Goyal said that India's farmers will gain wider market access for fruits, vegetables, spices and other agricultural produce. He said, the agreement will help improve productivity, support higher incomes and strengthen livelihoods. The Minister highlighted that sensitive sectors,

including dairy, remain protected, keeping farmers' welfare at the heart of the government's approach.

**(Byte - PIYUSH GOYAL)**

The Minister said that New Zealand's commitment to facilitate 20 billion US dollars in investment into India holds immense potential to strengthen manufacturing, infrastructure, services and innovation. Mr Goyal said, this agreement will also create employment opportunities. He expressed confidence that this win-win partnership will achieve many more milestones, guided by the shared vision of growth and mutual prosperity between the two nations.

The FTA between India and New Zealand was signed in April this year at Bharat Mandapam in New Delhi. The Agreement will create new opportunities in services, investment and professional, student and youth mobility, including enhanced pathways for Indian professionals and students. India and New Zealand share longstanding and close relations, anchored in strong people-to-people ties and expanding cooperation across trade and investment, agriculture, education, sports, technology and other areas. The Bilateral merchandise trade between India and New Zealand stood at around 1.1 billion US dollars in 2025-26. The FTA represents a significant step in further strengthening these ties and creating new opportunities for businesses and communities in both countries.

**<><>DIPENDRA/1633**

**SANJIO EP-I 19-10-2026**

**JITENDRA SINGH-SPECIAL CAMPAIGN**

Minister of State for Personnel, Public Grievances and Pensions, Dr Jitendra Singh today reviewed the progress of Special Campaign 6.0 in New Delhi. The Campaign aims to strengthen Swachhata, improve efficiency, promote digital governance, improve work environment and culture, ensure timely disposal of pending matters and promote better management of official resources.

Talking to reporters, Dr Singh said that this is the 6th edition of the cleanliness campaign. He said that the campaign, which began on the 2nd of this month, will continue till the 31st of this month. The Minister highlighted that the meeting reviewed physical and electronic records, office scrap and other materials requiring weeding out or disposal. He further informed that stakeholders across the Department and its associated offices have been sensitised to ensure that e-waste is appropriately identified, segregated, disposed of and managed in accordance with the E-Waste (Management) Rules, 2022. He also said that scrap worth over six thousand crore rupees has been deposited into the government treasury in the past five years as part of this campaign.

**(BYTE-JITENDRA SINGH)**

Secretaries of the Department of Personnel and Training, Department of Science and Technology, the Ministry of Earth Sciences, and the Department of Biotechnology, along with the Director General of the Indian Institute of Public Administration were present on the occasion.

**<><>RISHU/DIPENDRA/1712**

**SANJIO EP-II**

**19.10.2026**

**RUBIO TRADE DEAL**

The US Secretary of State Marco Rubio today said that the United States is close to finalising a trade deal with India. Speaking to reporters in Samarkand, Uzbekistan, Rubio also defended Washington's decision to temporarily waive sanctions for countries importing Russian oil and gas, saying the move was aimed at easing pressure on global energy supplies and prices. He said every country has to consider its own circumstances, including geography and the difficulty of sourcing energy from alternative suppliers. Rubio added that these factors must be weighed when making foreign policy decisions. Rubio is scheduled to visit Mumbai tomorrow,

where he will meet External Affairs Minister S Jaishankar. He is also expected to travel to Jamnagar later this week.

**<><>INTEKHAB/ANKIT/ANI/IANS/1552**

**SANJIO EP-II 19.10.2026**

**EVE FRANCE- PROTEST**

The police prefecture of Bouches-du-Rhone in southern France today banned all gatherings and demonstrations throughout the city of Marseille from noon to 8 pm local time (1800 GMT). French President Emmanuel Macron has vowed legal action against those responsible for violence during protests across the country on Saturday. In France, nationwide demonstrations on Saturday drew some 550,000 participants, uniting farmers, trade unions, climate activists and students demanding relief from high fuel prices, inflation and public service cuts. The gatherings rapidly descended into violent clashes. According to the French Interior Ministry, 997 police officers and gendarmes were injured, seven of them seriously, while 2,397 people were arrested nationwide.

Protests against the rising cost of living also swept northern Italy. In Milan, hundreds of demonstrators besieged Piazza del Duomo, throwing firecrackers and bottles at police. Clashes between police and protesters also broke out in Belgium's capital Brussels as students and their supporters took to the streets to protest education reforms and rising costs. Thousands of people demonstrated in Lisbon, Porto, Coimbra and other Portuguese cities to demand affordable housing and action to curb the rising cost of living. Several European leaders have condemned the violence, vowing action against rioters. Italian Prime Minister Giorgia Meloni strongly condemned the chaos. **<><><>**

**PARAS/IANS/NET/1608**

**SANJIO EP-I 19-10-2026**

**POLAND PM-INDIA VISIT**

The Prime Minister of the Republic of Poland Donald Tusk will be on a three-day visit to India starting this Wednesday. He is visiting India at the invitation of Prime Minister Narendra Modi. He will be accompanied by

Minister of Finance and Economy of Poland Andrzej Domanski, and a large business delegation.

During his visit Prime Minister Tusk will hold bilateral talks with his Indian counterpart on Thursday during which both leaders are expected to review the entire spectrum of bilateral relations. They will also exchange views on regional and global issues of mutual interest. PM Donald Tusk will also travel to Bengaluru, where he will engage with various business stakeholders including from the IT and space sectors. An India-Poland Business Forum will also be held on the 22nd of this month in New Delhi and on the 23rd in Bengaluru.

The Ministry of External Affairs said that the visit will provide an opportunity to further strengthen the India-Poland Strategic Partnership. It will also help in advancing cooperation in areas of mutual interest, including trade and investment, defence, emerging technologies, renewable energy, education, culture and people-to-people ties. It will also serve to deepen the India-EU strategic partnership.

This will be the Poland Prime Minister's second visit to India in his capacity as the Prime Minister of Poland, the first being during his earlier tenure in 2010. Prime Minister Tusk has also visited New Delhi in 2017 for the India-EU Summit in his capacity as President of the European Council.

**<<<>>> PRIYA/ 1548**

**SANJIO EP-I 20.10.2026**

**GOVT- META**

Government has asked Meta, owner of Instagram and Facebook, to ensure that its recommendation systems do not result in disproportionate exposure of users to a single or limited set of narrative. In an advisory, the Ministry of Electronics and Information Technology (MeitY) suggested that the company step up checks on content that could cause public disorder or incite violence or other unlawful activity. It further asked Meta to undertake appropriate measures to provide adequate context in relation to photographs, videos, graphics, or other content depicting on-going public events, particularly where the authenticity, date, location or circumstances of such content may not be readily apparent to users. **<><><>**

**PRIYA/ 1448 HRS**

**SANJIO EP-I 19.10.2026**

**SHIVRAJ- AGRI PORTAL**

Agriculture and Farmers Welfare Minister Shivraj Singh Chouhan today launched the upgraded Agri Welfare Portal for farmers. The portal aims to provide farmers across the country with direct, easy access to government schemes, financial assistance and reliable agricultural information on their mobile phones, eliminating procedural hurdles and the role of intermediaries. Addressing the launch programme, the Minister said that with the upgraded portal, farmers will no longer need to visit multiple government offices or navigate different websites to obtain information about schemes or submit applications. He added that Prime Minister Narendra Modi's vision is to ensure that the government remains accessible to citizens and farmers at all times through their mobile phones. Mr Chouhan said that the platform will also bring together Farmer Producer Organisations, Primary Agricultural Credit Societies, agricultural scientists, researchers and startups, creating a common digital platform for the wider agricultural ecosystem.

**BYTE- SHIVRAJ SINGH CHOUHAN**

The Minister said that to help farmers make effective use of the portal and other digital tools, a special training campaign will be conducted through Krishi Vigyan Kendras across the country. Emphasising the importance of reliable information, Mr Chouhan directed officials to ensure that the portal remained accurate and regularly updated. The platform will serve as a single-window gateway to major government initiatives, including PM-KISAN, AgriStack and the Pradhan Mantri Fasal Bima Yojana, making it easier for farmers to access relevant services and information through a common interface.

**<<<>>> SHIVANG/ANAND/ 1750**

**SANJIO EP-II 19.10.2026**

**REV ASIAN PARA GAMES-MEDALS**

At Asian Para Games, Nishad Kumar clinched the India's first para-athletics gold, winning the men's long jump T47 event with a best effort of 7.11 meter in Aichi-Nagoya, Japan. Soumya won gold in the women's 1500m T12/T13 event, while Radha Venkatesh secured silver.

In the men’s javelin F46 event, Rinku clinched gold and Ajeet Singh won silver.

Earlier in the day, shooter Mona Agarwal claimed the gold with a Games record, while Avani Lekhara took the silver in the women's 10 metre air rifle SH1 event in Nagoya.

In Judo, Visually impaired judoka Kokila won silver medal in women's J2 - 52kg Category. While Kapil Parmar won bronze in men's J1 - 70 kg category. In para Swimming, Ravi Karthik won silver medal in men's 100 m Freestyle S13 event. With this country’s medal tally has risen to 11, including four gold, five silver and two bronze medals.

**<<<>>> NANDINI/PTI/CB/1703**